रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221 [Price Rs. 5.00 Paise.
రిజిస్ట్రీ సంఖ్య డి - 221 మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १३ मार्च, १९९५ / २२ फालगुन, १९१६शक | खंड १० |
| No. 2 | New Delhi | Monday | 13th March, 1995 / 22nd Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 13 మార్చి, 1995 / 22 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Stamp Act, 1899 (Act 2 of 1899); (2) The Revenue Recovery Act, 1890, (Act 1 of 1890); (3) The All India Services Act, 1951 (Act 61 of 1951) and (4) The Press Council Act, 1978 (Act 37 of 1978) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

### *న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :---

(1) ది ఇండియన్ స్టాంప్ యాక్టు, 1899 (1899లోని 2వ చట్టము); (2) ది రివెన్యూ రికవరీ యాక్టు, 1890 (1890లోని 1వ చట్టము); (3) ది ఆల్ ఇండియా సర్వీసెస్ యాక్టు, 1951 (1951లోని 61వ చట్టము) మరియు (4) ది ప్రెస్ కౌన్సిల్ యాక్టు, 1978 (1978లోని 37వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించబడినది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# శిస్తు వసూలు చట్టము, 1890

## (1890 లోని 1వ చట్టము)

**(14 ఫిబ్రవరి, 1890)**

### కొన్ని ప్రభుత్వ అభ్యర్థనల సొమ్మును వసూలు చేయుట కొరకై శ్రేష్ఠతరమైన నిబంధన చేయుటకైన చట్టము

కొన్ని ప్రభుత్వ అభ్యర్థనల సొమ్మును వసూలు చేయుట కొరకై శ్రేష్ఠతరమైన నిబంధనలు చేయుట ఉపయుక్తమైనందున; ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది.

1. (1) ఈ చట్టమును శిస్తు వసూలు చట్టము, 1890 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, మరియు విస్తరణ.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-- నిర్వచనములు.

(1) "జిల్లా" అను పదపరిధిలో ప్రెసిడెన్సీ పట్టణము చేరియుండును;

(2) "కలెక్టరు" అనగా జిల్లా యొక్క భూమిశిస్తు వ్యవహారపు బాధ్యత గల ముఖ్య అధికారి అని అర్థము; మరియు

(3) "బకాయీదారు" అనగా భూమిశిస్తు బకాయి అయినను భూమిశిస్తు బకాయివలె వసూలు చేయదగు పైకమైనను ఏ వ్యక్తి నుండి రావలసియున్నదో ఆ వ్యక్తి అని అర్థము; మరియు ఈ పదపరిధియందు ఏదేని అట్టి బకాయిని లేక పైకమును చెల్లించుటకు హామీదారుగా బాధ్యుడైన వ్యక్తి చేరియుండును.

3. (1) భూమిశిస్తు బకాయియైనను, లేక భూమిశిస్తు బకాయివలె వసూలు చేయదగు పైకమునైనను బకాయిదారు కలెక్టరుకు చెల్లింపవలసియుండి, ఆ బకాయి ప్రొద్భూతమైన లేక ఆ పైకము చెల్లింపవలసియున్న జిల్లా కాక ఇతర జిల్లాలో బకాయిదారుగాని అతని ఆస్తిగాని ఉన్నయెడల కలెక్టరు ఆ ఇతర జిల్లా యొక్క కలెక్టరుకు అనుసూచిలోని ప్రరూపమునకు వీలయినంత దరిదాపుగ ఉండునట్లు ఈ క్రింది వివరములతో ఒక ధ్రువపత్రమును పంపవలెను. చెల్లింపబడవలసిన జిల్లాలలో కాక ఇతర జిల్లాలలో; ఆదేశికను అమలు జరుపుట ద్వారా ప్రభుత్వ అభ్యర్థనల సొమ్మును వసూలుచేయుట.

(ఎ) బకాయిదారు పేరు, అతనిని ఆనవాలు పట్టుటకు అవశ్యకమగు ఇతర వివరములు, మరియు

(బి) అతడు చెల్లించవలసిన మొత్తము మరియు దేని బాబతున చెల్లించవలసియున్నదో దాని ఖాతా.

(2) ధ్రువపత్రముపై దాని నొసగిన కలెక్టరుగాని, అతని వ్రాతపూర్వక ఉత్తరువు ద్వారా ఈ కర్తవ్యము అప్పగించబడినట్టి అధికారిగాని దానిపై సంతకము చేయవలెను, అట్టి ధ్రువపత్రము, ఈ చట్టము ద్వారా అన్యథా నిబంధింపబడినట్లు తప్ప, అందులో తెలుపబడిన విషయములకు నిశ్చాయకమైన రుజువైయుండును.

(3) ఆ ఇతర జిల్లా కలెక్టరు, ధ్రువపత్రము తనకు అందిన మీదట అందు తెలుపబడిన మొత్తమును, అది తన జిల్లాలోనే ప్రోద్భూతమైన భూమి శిస్తు బకాయియైయుండిన ఎట్లో అట్లే వసూలు చేయుటకు ఉపక్రమించవలెను.

పైకడపటి పరిచ్ఛేదము క్రింద వసూలైన మొత్తమును చెల్లించుటకు తనకు బాధ్యత లేదను వ్యక్తికి లభ్యమగు ప్రత్యుపాయము.

4. (1) ధ్రువపత్రములో తెలుపబడిన మొత్తమును వసూలు చేయుటకై, పై కడపటి పరిచ్ఛేదము క్రింద ఒక వ్యక్తిపై చర్యలు తీసుకొనబడినప్పుడు, ఆ వ్యక్తి, ఆ మొత్తమును గాని అందు ఏదేని భాగమును గాని చెల్లించుటకు తనకు బాధ్యత లేదనుచు దానిని ఆ వ్యక్తిగాని అతని ఏజెంటు గాని సంతకము చేసిన వ్రాతమూలక ఆక్షేపణతో అట్టి మొత్తమును చెల్లించినచో, అట్లు చెల్లించిన మొత్తమును లేక ఆ మొత్తములో భాగమును తిరిగి పొందుటకు అతడు దావా వేయవచ్చును.

(2) ధ్రువపత్రము నొసగిన కలెక్టరు కార్యాలయము ఏ స్థానిక ప్రాంతములో గలదో అచట అధికారిత కలిగినట్టి సివిల్ న్యాయస్థానములో ఉప పరిచ్ఛేదము (1) క్రింద దావా వేయబడవచ్చును, మరియు బకాయి ప్రోద్భూతమైన లేక ఆ పైకమును చెల్లించు బాధ్యత ఏర్పడిన స్థలములో అమలునందుండు శాసనము ననుసరించి ఆ దావా నిర్ధారణ జరగవలెను.

(3) ఆ దావాలో వాది, పై కడపటి పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని పైన చెప్పబడిన స్థలమునందు అమలులోనున్న శాసనమునకు లోబడి, ధ్రువ పత్రములో తెలుపబడిన ఏ విషయమును గురించియైనను సాక్ష్యము నొసగవచ్చును.

(4) ఈ చట్టము విస్తరించునట్టి ఏదేని రాజ్యమునందు కలెక్టరు ఒసగిన ధ్రువపత్రములో తెలుపబడిన మొత్తమును వసూలు చేయుటకు పాకిస్తాను లేక బర్మా యొక్క శాసనములోని భాగముగా అమలునందుండి ఈ చట్టము క్రిందనైనను లేక పాకిస్తాను లేక బర్మా యొక్క శాసనములో భాగమగు తదనురూపమైన ఏదేని ఇతర చట్టము క్రిందనైనను సందర్భానుసారముగ పాకిస్తానులో లేక బర్మాలో గల వ్యక్తిపై చర్యలు తీసికొనబడినచో ఈ పరిచ్ఛేదము వర్తించును.

ఇతర ప్రభుత్వాధికారులు లేక స్థానిక ప్రాధికారులు శిస్తు బకాయిల వలె వసూలు చేయదగు పైకమును కలెక్టరు వసూలుచేయుట.

5. కలెక్టరు కానట్టి ఎవరేని ప్రభుత్వాధికారి లేక స్థానిక ప్రాధికారి ఏదేని పైకమును భూమిశిస్తు బకాయివలె వసూలు చేయవలసియున్నయెడల, ఆ అధికారి యొక్క లేక ప్రాధికారి యొక్క కార్యాలయము ఏ జిల్లాలోనున్నదో ఆ జిల్లా కలెక్టరు, ఆ అధికారి యొక్క లేక ప్రాధికారి యొక్క అభ్యర్థనపై ఆ పైకమును అది తన జిల్లాలోనే ప్రోద్భూతమైయుండిన ఎట్లో అట్లే భూమిశిస్తు బకాయివలె వసూలు చేయుటకు ఉపక్రమించవలెను, మరియు తనకే చెల్లించవలసిన పైకమువలె వేరొక జిల్లాలోని కలెక్టరుకు ఆ వసూలు చేయవలసిన మొత్తమును గురించి ఈ చట్టమునందలి నిబంధనల క్రింద ఒక ధ్రువపత్రమును పంపవచ్చును.

ఈ చట్టము క్రింద విక్రయించుటకు లోనైన ఆస్తి.

6. (1) ఈ చట్టము క్రింద జిల్లా కలెక్టరుకు ఒక ధ్రువపత్రము అందినపుడు, ఆ జిల్లాలో బకాయిదారుకు గల స్థిరాస్తిని అంతరణ చేయుటను లేక ప్రభావితము చేయుటను నిషేధించుచు ఆ కలెక్టరు ఒక అధిప్రఖ్యానము జారీచేయవచ్చును.

(2) కలెక్టరు ఎప్పుడైనను వ్రాతమూలక ఉత్తరువు ద్వారా ఆ అధిప్రఖ్యానమును ఉపసంహరించవచ్చును, మరియు ఆ ధ్రువపత్రములో తెలుపబడిన మొత్తము వసూలైనపుడు గాని ఆ మొత్తమును వసూలు చేయుటకై ఆస్తిని విక్రయించినపుడు గాని ఆ అధిప్రఖ్యానమును ఉపసంహరించినట్లు భావించబడవలెను.

(3) అధిప్రఖ్యానము జారీయైన పిమ్మటను దానిని ఉపసంహరించుటకు పూర్వమును విక్రయము, దానము, తాకట్టు ద్వారా గాని లేక అన్యథాగాని ఆ ఆస్తి లేక బకాయిదారునకు అందుగల హితము ప్రభవించునటుగా ఏదేని అన్యాక్రాంతము చేయబడినయెడల అది ప్రభుత్వ విషయమునను ధ్రువపత్రములో తెలుపబడిన మొత్తమును వసూలు చేయుటకు జరిపిన విక్రయములో ఆ ఆస్తిని కొనుగోలు చేసిన ఎవరేని వ్యక్తి విషయమునను, చెల్లనిదగును.

(4) ఈ పరిచ్ఛేదమునందలి పై నిబంధనలకు లోబడి ధ్రువపత్రములో తెలుపబడిన మొత్తమును వసూలు చేయుటకు ఈ చట్టము క్రింద ఏదేని స్థిరాస్తిపై చర్యలు తీసికొనబడినప్పుడు ఆ స్థిరాస్తియందు బకాయిదారుకు గల హితములపై మాత్రమే అట్టి చర్యలు తీసికొనబడవలెను, మరియు అట్టి హితములపై చర్యలు తీసికొనబడినవను కారణమాత్రముననే, బకాయిదారు సద్భావముతో కల్పించిన అభిభారములు, చేసిన అనుదానములు, కాంట్రాక్టులు చెల్లనివికారాదు.

(5) ఈ పరిచ్ఛేదము క్రింది అధిప్రఖ్యానము డప్పు వాయించుట ద్వారా నైనను ఆచారానుగతమైన ఇతర పద్ధతి ద్వారానైనను మరియు దాని నకలును అందుకు సంబంధించిన ఆస్తియందు గాని దాని సమీపమునందుగాని స్పష్టముగ కన్పించు ఏదో ఒక స్థలమున అంటించుట ద్వారానైనను చేయబడవలెను.

**శిస్తుకు సంబంధించిన స్థానిక శాసనముల వ్యావృత్తి.**

7. పై పరిచ్ఛేదములోని దేదియు--

(ఎ) భూమి శిస్తును లేక భూమిశిస్తు బకాయిలవలె వసూలు చేయదగు పైకమును వసూలు చేయుటకు తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర అనుశాసనము ద్వారా నిబంధింపబడిన ఏదేని ప్రతిభూతిని న్యూనపరచునదిగా గాని నిబంధనలను భంగపరచునదిగా గాని లేక

(బి) తత్సమయమున అమలునందున్న ఏదేని అనుశాసనము క్రింద ఒక పురపాలికపై ప్రాధికారముగల కార్పొరేషనుకు, కమీషనరుకు, కమిటీకి, మండలికి, పరిషత్తుకు లేక వ్యక్తికి చెల్లించవలసిన ఏదేని పన్ను వసూలు చేయుటకై ఎవరేని వ్యక్తిని అరెస్టు చేయుటకు అధికారము నొసగుననిగాని

అన్వయింపబడరాదు.

**భారతదేశము వెలుపల ఉత్పన్నమయ్యెడి కొన్ని ప్రభుత్వ అభ్యర్థనల సొమ్మును భారతదేశములో వసూలుచేయుట.**

8. భారతదేశములోని భాగము కాకుండి కేంద్ర ప్రభుత్వ పాలనలోనున్న ఏదేని స్థానిక ప్రాంతమునకు ఈ చట్టమును వర్తింపజేసినప్పుడు ఆ స్థానిక ప్రాంతములో ప్రాదుర్భూతమగు భూమిశిస్తు బకాయినిగాని, భూమిశిస్తు బకాయివలె వసూలు జేయదగు పైకమును గాని, ఆ స్థానిక ప్రాంతములో కలెక్టరుకైనను, ఇతర ప్రభుత్వాధికారికైనను స్థానిక ప్రాధికారికైనను చెల్లించవలసియుండుచో అది ఈ చట్టము క్రింద భారత దేశములో వసూలు చేయబడవచ్చును.

**బర్మాదేశములో ప్రాదుర్భూతమగు భూమిశిస్తులు మొదలగు వాటిని భారతదేశమునందు వసూలు చేయుట.**

9. (1) బర్మా దేశములో ప్రాదుర్భూతమగు భూమిశిస్తు బకాయినిగాని భూమిశిస్తు బకాయివలె వసూలుజేయదగు పైకమును గాని బర్మా దేశములో కలెక్టరుకైనను, ఇతర ప్రభుత్వాధికారికైనను, స్థానిక ప్రాధికారికైనను చెల్లించవలసియుండుచో దానిని ఈ చట్టము క్రింద భారతదేశమునందు వసూలు చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వము ఆదేశించవచ్చును, అటుపై అట్టి బకాయిగాని, ఆ పైకముగాని ఆ విధముగా వసూలు చేయబడవలెను:

అయితే, భారతదేశములో ప్రాదుర్భూతమగు బకాయిని భారతదేశములో ఆక్షేపణతో చెల్లించు వ్యక్తికి 4వ పరిచ్ఛేదము క్రింద లభ్యమగు ప్రత్యుపాయము, బర్మాదేశములో ప్రాదుర్భూతమగు బకాయిని ఆక్షేపణతో భారతదేశములో చెల్లించు

వ్యక్తికి బర్మాదేశములో బర్మాదేశ శాసనము క్రింద లభ్యమగునని కేంద్ర ప్రభుత్వము తృప్తిచెందిననే తప్ప, అట్టి ఆదేశము నొసగరాదు.

1922 లోని 11.

(2) భారత ఆదాయ పన్ను చట్టము, 1922 యొక్క పరిచ్ఛేదము 46 (2) వినాయింపు క్రింద భారత ఆదాయపన్ను మరియు సూపర్ పన్నుల విషయములో కలెక్టరుకు ఏ అదనపు అధికారములు గలవో అట్టి అధికారములను-బర్మా దేశములో అమలునందున్న ఆదాయపు పన్నుకు లేక సూపర్ పన్నుకు సంబంధించిన అనుశాసనముల క్రింద రావలసియున్న పన్ను బకాయిలను లేక శిస్తులను ఈ పరిచ్ఛేదమునుబట్టి వసూలు చేయుటకు కలెక్టరు-కలిగియుండవలెను.

(3) ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2) బర్మాదేశమునకు సంబంధించి ఎట్లు వర్తించునో, అట్లే పాకిస్తాను దేశమునకు సంబంధించి వర్తించవలెను.

కొన్ని సందర్భములలో, వసూలైన డబ్బును పంపుటలో కలెక్టర్ల కర్తవ్యము.

10. ఈ చట్టము క్రింద కలెక్టరుకు మరొక రాజ్యపు కలెక్టరు నుండి గాని, పాకిస్తాను లేక బర్మా దేశమునందలి కలెక్టరు నుండి గాని, ధ్రువపత్రము అందినయెడల కలెక్టరు ఆ ధ్రువపత్రమును బట్టి తాను వసూలు చేసిన ఏదేని పైకమును దానికి సంబంధించి తనకైన ఖర్చులను పట్టుకొని, అట్టి కలెక్టరుకు పంపవలెను.

## అనుసూచి

### ధ్రువపత్రము

(పరిచ్ఛేదము 3 ఉపపరిచ్ఛేదము (1) చూడుము)

..... కలెక్టరు నుండి

..... కలెక్టరుకు తేదీ

రూ. పైకము .......... లెక్క బాబతు క్రింద ............ యొక్క కుమారుడైన .................. నివాసి చెల్లించవలసియున్నది. అతడు మీ జిల్లాలో (............... చోట ఉన్నాడని) (...............తో కూడి యున్న అతని ఆస్తి (.................. చోట కలదని) విశ్వసనీయముగ తెలియవచ్చినది.

శిస్తు వసూలు చట్టము, 1890 యొక్క నిబంధనలకు లోబడి మీ జిల్లాలోనే భూమిశిస్తు బకాయి ప్రోద్భూతమైన ఎట్లో అట్లు సదరు పైకమును మీరు వసూలుచేసి ................లో గల నా కార్యాలయమునకు పంపవలసినదిగా ఇందుమూలముగ మిమ్ము కోరుచున్నాను.

ఎ.బి.

..... యొక్క కలెక్టరు.